www.aakshitha.com

People's voice


అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 30 | జూన్ | 2026 | పేజీలు: 08



దివ్యాంగుల పునరావాసానికి

# ఆటో బహుకరణ

## వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి/అక్షిత బ్యూరో:** జిల్లా కేంద్రంలోని యాదగిరిగుట్ట మండలంలో ఉన్న దివ్యాంగుల పునరావాస కేంద్రానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూలర్ పువరైటీ సౌజన్యంతో ప్రత్యేకంగా అందించిన ఆటో వాహనాన్ని జిల్లా ..మిగతా 2లో

అర్జీలను సత్వరమే

# పరిష్కరించాలి

## కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓ స్వామి, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 225 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 102, కరీంనగర్ నగరపాలికకు 62 దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులు, ప్రజావాణి దరఖాస్తులను ఆరోహణ క్రమంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని హాస్టళ్ల లో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్ల వివరాలు, విద్యార్థుల సంఖ్య, గతంలో ప్లాంట్లను మరమ్మత్తు చేసిన ఏజెన్సీల వివరాలతో గూగుల్ షీట్ లో నమోదు చేయాలని ..మిగతా 2లో



వేగిరంగా

# భూ సేకరణ

## ప్రాజెక్టుల భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## కలెక్టర్ చంద్ర శేఖర్



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. డిండి, దున్నపోతుల గండి తదితర ప్రాజెక్టుల భూసేకరణ మొదలుకొని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ కార్యక్రమాన్ని వేగవంతం చేసి పూర్తిచేసేలా ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి ఫిర్యాదులపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సాధారణ ప్రజావాణితో పాటు, రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదుల ..మిగతా 2లో

వర్షం అడ్డొచ్చినా

రైతు సంక్షేమం

# ఆగదు

## రైతు ఆశీర్వాద సభ వాయిదా

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

## రైతు భరోసా పంపిణీ

## అనంతరం రైతు ఆశీర్వాద సభ

## రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చేపడు తున్న రైతు సంక్షేమ ప్రజా కార్యక్రమాలను మెచ్చి వరణ దేవుడు కరుణించాడని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈనెల 30న చింతకాని మండలం జగన్నాథపురంలో నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ సభా ప్రాంగణాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి డిప్యూటీ సీఎం సోమవారం పరిశీలించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మీడియాతో మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు,శ్రీ వర్షాల కారణంగా ఈ నెల 30న ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్ జగన్నాథపురం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరవనున్న రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రైతులు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అన్నారు.వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో సభా ప్రాంగణం పూర్తిగా బురదమయంగా ..మిగతా 2లో



ప్రత్యేక ఆకర్షణగా

# ప్రజా పాలన



## ప్రత్యేక ఆకర్షణగా ప్రజా పాలన

## 99 రోజుల ప్రగతి ప్రణాళిక ఛాయాచిత్ర ప్రదర్శన

## జిల్లా పౌర సంబంధాల శాఖ సేవలు ప్రశంసనీయం

## మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

**మెదక్, అక్షిత బ్యూరో :** ప్రజావాణినిపురస్కరించుకొని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక వివిధ శాఖల సంక్షేమ ..మిగతా 2లో

## దివ్యాంగుల పునరావాసానికి ఆటో బహుకరణ



**మొదటి పేజీ తరువాయి...**

కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులకు మెరుగైన సేవలు అందించడంలో ఈ ఆటో వాహనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వారి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అదనపు డీఆర్డీఓ డిపి ఏం యు ఎస్ ఏపిఎం జిల్లా సమాఖ్య ఓబీ సభ్యులు, ఏపీఎంలు, ఎన్ ఎస్ సి సి కార్యకలాపాల సిబ్బంది, ఆయాలు, దివ్యాంగుల పిల్లలు, వారి తల్లిదండ్రులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**మొదటి పేజీ తరువాయి...**

సంబంధిత అధికారులను ఆదేశించారు. రెడ్ క్రాస్ లో సభ్యత్వం తీసుకోవాలి.

సమాజ సేవ, ఆపదలో ఉన్నవారికి సాయం అందించేందుకు రెడ్ క్రాస్ లో సభ్యత్వం తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే మన జిల్లా సభ్యత్వ నమోదులో ముందు ఉండేలా ఉద్యోగులు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

## ప్రత్యేక ఆకర్షణగా ప్రజా పాలన

**మొదటి పేజీ తరువాయి...**



వారోత్సవాల కార్యక్రమాల విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాయ చిత్ర ప్రదర్శనను జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ , అదరపు కలెక్టర్ నగేష్ ఇతర జిల్లా అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక విజయవంతంగా జిల్లాలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అత్యంత చెరువు చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మెదక్ జిల్లాలో అధికారులు ప్రజలు భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలను ఛాయాచిత్రాల రూపంలో

ప్రజలు వీక్షించేందుకు ఈ చిత్ర ప్రదర్శన ప్రతి సోమవారం ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేగిరంగా భూ సేకరణ

**మొదటి పేజీ తరువాయి...**



పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, పెద్ద శాఖలలో 5 కు మించి ఎక్కువ ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా చూడాలని, చిన్న శాఖలలో అసలు ఫిర్యాదులే పెండింగ్ లేకుండా పరిష్కరించాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఎప్పటిలాగే వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో ప్రవేశాల కోసం వచ్చిన దరఖాస్తులను ఆయా సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు పరిశీలించి వాటికి ప్రాధాన్యత ఇచ్చి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేయాలని చెప్పారు. వనమహోత్సవం కింద ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని పాఠశాలలు, హాస్టల్లలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, ప్రతి విద్యార్థితో ఒక మొక్క నాటించి సంరక్షించే బాధ్యత అప్పగించాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలని, ఎక్కడ ఇబ్బంది రాకూడదని, ఇదే సమయంలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటలు సాగు చేసి నష్టపోకుండా అవగాహన కల్పించాలని, వర్షాలు వచ్చినప్పుడు పంటలు సాగు చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు అన్ని సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని, వచ్చేనెల మొదటి వారంలో ఫుడ్ సేఫ్టీ సమావేశాలు నిర్వహించాలని, జిల్లా అధికారులందరూ మంగళవారంలోగా టూర్ డైరీలు సమర్పించాలని ఆదేశించారు . శాఖలకు సంబంధించి నివేదికలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. మిర్యాలగూడలో పైలెట్ పద్ధతిన చేపట్టిన నక్ష సర్వే పనులు వేగవంతం చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు ,తదితర అంశాలపై సమీక్షించారు.



రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,డిఆర్ఓ దశరథ్, డిఆర్ డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పి సి ఈ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనింగ్) శ్రీకాంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 65,ఇతర శాఖలకు 41,మొత్తం 106 ఫిర్యాదులు వచ్చాయి.

# వర్షం అడ్డొచ్చినా రైతు సంక్షేమం ఆగదు

**మొదటి పేజీ తరువాయి...**



మారిందని ప్రస్తుత పరిస్థితుల్లో లక్షలాది మంది రైతుల సమక్షంలో సభ నిర్వహించడం సాధ్యం కాదని తెలిపారు.రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రైతుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని సభను వాయిదా వేస్తోందని పేర్కొన్నారు. తొలుత ప్రారంభోత్సవ సభగా నిర్వహించాలని భావించిన ఈ కార్యక్రమాన్ని ఇప్పుడు రైతు భరోసా పంపిణీ పూర్తయిన అనంతరం మరింత వైభవంగా రైతు ఆశీర్వాద సభ పేరుతో ముగింపు వేడుకగా నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం జిల్లాలో జూలై 3 లేదా 4వ తేదీ వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మరో వారం రోజుల వాతావరణ పరిస్థితులను సమీక్షించి పరిస్థితులు అనుకూలిస్తే జూలై 6, 7 లేదా 8వ తేదీల్లో సభ నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు స్థానిక మంత్రులు ప్రజాప్రతినిధులు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రైతులు ప్రజలు ఈ సభపై విశేష ఆసక్తి చూపుతున్నారని వాతావరణం అనుకూలించిన వెంటనే నిర్వహించే రైతు ఆశీర్వాద సభ ప్రజలు ఊహించని స్థాయిలో విజయవంతం అవుతుందని డిప్యూటీ సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్షాల కారణంగా చింతకాని మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనాల్సిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేసినట్లు తెలిపారు. రైతుల భద్రత, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

వర్షం అడ్డొచ్చినా రైతు సంక్షేమం ఆగదని రైతు భరోసా నిధుల విడుదలకు సీఎం సిద్ధంగా ఉన్నారని

మంగళవారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం నిధులను విడుదల చేస్తారని మంత్రి వెల్లడించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసే ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.రైతు భరోసా రుణమాఫీ అంశాలపై ప్రతిపక్ష నాయకులు అర్థంపర్థం లేని విమర్శలు చేస్తున్నారని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో రైతు బంధు కింద రూ. 72 వేల కోట్లు అందించగా ప్రజా ప్రభుత్వం కేవలం రెండున్నరేళ్లలోనే రైతు భరోసా ద్వారా రూ. 36 వేల కోట్ల సాయం అందించిందని అన్నారు.

యూరియా పంపిణీ కోసం రూపొందించిన యాప్ ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందుతూ ఉన్నాయని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందని ఈ పాలనలో తెలంగాణలో రైతు రాజ్యం సాకారమై దేశానికే మార్గదర్శకంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్ విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయ చందర్ డిఆర్డీవో శ్రీరామ్ ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్ జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరదలపై ముందస్తు వ్యూహం

**ప్రాణ, ఆస్తి రక్షణకు యంత్రాంగం పూర్తి సంసిద్ధం**

**భారీ వర్షాలు, వరదలపై ముందస్తు ప్రణాళికతో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశం**

**ముంపు కుటుంబాలకు మూడు నెలల రేషన్, గర్భిణీలు--వృద్ధుల తరలింపుపై ప్రత్యేక దృష్టి**

**డీడీఆర్ఎఫ్ బృందాలు, పడవలు, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచాలని సూచన**

**పునరావాస కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశం**







**ములుగు, అక్షిత ప్రతినిధి:** వర్షాకాలంలో సంభవించే భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విపత్తు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ హాల్లో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌తో కలిసి భారీ వర్షాలు, వరదలు, విపత్తు నిర్వహణపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వరద ప్రభావిత కుటుంబాలను ముందుగానే గుర్తించి మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని జూలైలోనే అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ముంపునకు గురయ్యే ఇళ్ల జాబితా సిద్ధం చేయడంతో పాటు గర్భిణీలు, వృద్ధులను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు.

లో-లెవెల్ కల్వర్టులు, వాగులు, గోదావరి పరివాహక ప్రాంతాలు, ప్రమాదకర మార్గాలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. భారీ వర్షాల సమయంలో ప్రజలకు వెంటనే హెచ్చరికలు జారీ చేస్తూ, పోలీసు--రెవెన్యూ--స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, బ్లీచింగ్, యాంటీ లార్వా మందులు తదితర అన్ని సౌకర్యాలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు. మేడారం, ఏటూరునాగారం ప్రాంతాల్లో డీడీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడంతో పాటు పడవలు, లైఫ్ జాకెట్లు, నైలాన్ తాళ్లు, ఇతర సహాయక సామగ్రిని అవసరమైన ప్రాంతాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని, ప్రత్యేక కమ్యూనికేషన్ గ్రూపులు ఏర్పాటు చేయాలని సూచించారు. జలపాతాలు ఉద్ధృతంగా ప్రవహించే సమయంలో పర్యాటకులను అనుమతించకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జి., సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, డీఎస్పీ రవీందర్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబిఏపి రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ టి వి పుల్లంరాజు రెండవ సారి ఏకగ్రీవ ఎన్నిక



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం నిర్మల్ జిల్లా బాసర లో ని వడ్డేపల్లి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఉదయం నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్ అధ్యక్షత వహించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏబీఏపి ఆధ్వర్యంలో శబరిమల నారాయణ తోడు లో ఏర్పాటు చేసిన అన్నదాన మందిరం గురించి వివరించారు. రాష్ట్ర కార్యదర్శి దుశెట్టి భాస్కర్ కార్యదర్శి నివేదిక సమర్పించారు. కేరళ తమిళనాడు ఆంధ్రప్రదేశ్ నుంచి విచ్చేసిన గురుస్వాములు ప్రసంగించారు. అధ్యక్షులు పుల్లంరాజు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యం లో వివిధ జిల్లాల్లో ఉత్తరానక్షత్రం రోజున స్వామి పేరుతో వివిధ స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జాతీయ అధ్యక్షులు కె అయ్యప్పదాస్ ఎన్నికల అధికారిగా రాచరమేష్ ఏబిఏపి పరిమనెంట్ ట్రస్టీ పరిశీలకులు గా ఉంది 2026-28 సంవత్సరాల ద్వి వార్షిక ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో డా. తోకచిచ్చు వెంకట పుల్లంరాజు ఏకగ్రీవంగా రెండవ సారి ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమానికి జాతీయ కార్యదర్శి బెల్లపు హరిప్రసాద్ జాతీయ ఉపాధ్యక్షులు బేతి తిరుమల రావు కార్యదర్శి జి శేఖర్ తెలంగాణ లోని అన్నిజిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు.

## ముస్లిం ఉపాధ్యాయుడి పై బిజెపి నాయకుల దాడిని ఖండిస్తూ ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో భరత్ చంద్ర పాఠశాలలో ఒక ముస్లిం ఉపాధ్యాయుడిపై దాడి అత్యంత ఖండనీయమైనది. మత విద్వేశం లేదా ఇతర కారణాలతో ఎవరిపైనైనా దాడి చేయడం మరియు సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్య. ఈ సంఘటనకు బాధ్యులైన వ్యక్తులు ఎవరైనా సరే వారి రాజకీయ లేదా ఇతర అనుబంధాలతో సంబంధం లేకుండా చట్ట ప్రకారం సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరం చేసినట్టు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోని అలాగే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టాలని ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ షేక్ అబ్దుల్ రహిమాన్ రాజకీయ పార్టీలకు అతీతంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాణోత్ భద్రు నాయక్ ముస్లిం నాయకులు అబ్దుల్ ఆహాద్ ఎండి మహమూద్ అవేజ్ ముక్తార్ అయ్యుబ్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్యవైశ్య మహాసభ ఘన సన్మానం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ ఆధ్వర్యంలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన ఆర్యవైశ్య విద్యార్థులకు ఆదివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మంలోని మమతా కాలేజీ రోడ్డులో ఉన్న పసుమర్తి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి జ్ఞాపికలు ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యా కమిటీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి ముఖ్య సమన్వయకర్త చారుగుండ్ల నరసింహమూర్తి విశిష్ట ఫౌండేషన్ ప్రతినిధి గుర్రం సీత స్టైమ్స్ పార్క్ జూనియర్ కాలేజ్ అధినేత కొండా శ్రీధర్ పసుమర్తి ఫంక్షన్ హాల్ అధినేత పసుమర్తి రామచంద్రరావు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయం కుటుంబానికే కాకుండా సమాజానికీ గర్వకారణమని పేర్కొన్నారు. కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని విద్యార్థులు లక్ష్యసాధనలో నిరంతరం శ్రమించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు విద్యా కమిటీ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ఉపాధ్యక్షులు వేమిశెట్టి మోహన్ దాస్ కార్యదర్శులు మందడపు శ్రీనివాసరావు వెచ్చా రామకృష్ణ దాచేపల్లి రామకృష్ణతో పాటు కమిటీ సభ్యులు విశేషంగా కృషి చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆర్యవైశ్య నాయకులు ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సన్మానం పొందిన విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఇలాంటి ప్రోత్సాహం మరింత ఉన్నత లక్ష్యాల వైపు ముందుకు సాగేందుకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు.

## రాజారాంపేట గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాజారాంపేటలో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయపూడి రామారావు ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు తెల్లం వెంకట్రావు జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు

**ప్రజావాణిలో 81 దరఖాస్తుల స్వీకరణ**

**భూ సమస్యలకు సంబంధించిన 26 వినతులు నమోదు**

**నిర్దిష్ట గడువులో అన్ని అర్జీల పరిష్కారానికి ఆదేశాలు**



**ములుగు, అక్షిత ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు దారులు సమర్పించిన ప్రతి అర్జీని సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 81 దరఖాస్తులు అందాయి. వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 18, పెన్షన్లకు 9, భూ సమస్యలకు 26, ఇతర శాఖలకు సంబంధించిన 28 దరఖాస్తులు నమోదయ్యాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని సంబంధిత శాఖ అధికారులు నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన ఆర్యవైశ్య కుటుంబానికి 25 వేల రూ" ఆర్థిక సహాయం

**మానవత్వం చాటిన వార్డు కౌన్సిలర్ పాశం శ్రీనివాసరావు**



**కోదాడ అక్షిత ప్రతినిధి** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న గర్రెపల్లి విశ్వేశ్వరరావు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు కౌన్సిలర్ పాశం శ్రీనివాస్ మానవత్వాన్ని చాటుతూ రూ.25 వేల ఆర్థిక సాయాన్ని సోమవారం బాధితుడు కి అందజేశారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు 32వ వార్డు కౌన్సిలర్ పాశం శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో బాధితుడి కుటుంబాన్ని పరామర్శించి ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు.

పేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన విశ్వేశ్వరరావు స్థానికంగా ఓ ఆయిల్ డిపోలో గుమస్తాగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో చికిత్స పొందుతూ ఉపాధి కోల్పోయిన నేపథ్యంలో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వెంటనే స్పందించి, బాధిత కుటుంబానికి అండగా నిలవాలని పార్టీ నాయకులను ఆదేశించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పాశం శ్రీనివాసరావు మాట్లాడుతూ, కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరగా కోలుకుని విశ్వేశ్వరరావు సాధారణ జీవితంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 32వ వార్డు ఇంచార్జి చీదెళ్ల హనుమంతరావు, కోట హరీష్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు భాష బోయిన భాస్కరరావు, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రాయపూడి వెంకటనారాయణ, వేమూరి లక్ష్మీనారాయణ, కొత్తూరు శ్రీనివాస్, ఎలమంచిలి రమణతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సిరిసిల్లలో సిఐటియు ఆధ్వర్యంలో

# బీడీ కార్మికుల ధర్నా

**బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 4 016 ఆసరా పింఛన్ .కేంద్ర ప్రభుత్వం పిఎఫ్ . పెన్షన్. 6000 అమలు చేయాలి**

**బీడీ కార్మికుల ఓట్లతో గెలిచిన**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్లమెంటులో బీడీ కార్మికుల పిఎఫ్. పెన్షన్ 6000 అమలపై మాట్లాడాలి**

**ఎమ్మెల్యే కేటీఆర్ జీవన భృతి 4016. అమలు చేయాలని అసెంబ్లీలో మాట్లాడాలి**

**బీడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు**

**ముశం రమేష్**




**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో** బీడీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయాలని వెంటనే 4016 రూపాయలు పెన్షన్ కేంద్ర ప్రభుత్వం పీఎఫ్ పింఛన్ 6000 అమలు చేయాలని సోమవారం రోజున సిరిసిల్ల ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్డీవో కు వినతి పత్రం అందించడం జరిగింది

ఈ సందర్భంగా బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ము శం రమేష్ . మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ బీడీ కార్మికులందరికీ 4016 రూపాయల పెన్షన్ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పడం జరిగింది కానీ మూడు సంవత్సరాలు గడుస్తున్నా బీడీ కార్మికుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ఉత్తర తెలంగాణలో ప్రతి ఇంటికి బీడీ కార్మికులు ఉంటారు. ఎన్నికల్లో గెలవాలంటే బీడీ కార్మికుల ఓట్లే కీలకంగా ఉంటాయి ఇచ్చిన హామీ అమలు చేయకుంటే రాబోయే కాలంలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుంది అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కూడా పీఎఫ్ పెన్షన్ కూడా పెంచకుండా కాలయాపన చేస్తున్నది పెన్షన్ కి సంబంధించి ఇప్పటివరకు చాలామందికి. అతి తక్కువ పెన్షన్ రావడం జరుగుతుంది వెయ్యి రూపాయల లోపే చాలామందికి పెన్షన్ వస్తున్నది కార్మిక సంఘాలు పిఎఫ్ పెన్షన్ 6000 పెంచాలని ఎన్నో సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిమ్మకు నీరు వచ్చినట్టు వివరిస్తున్నది బీడీ కార్మికుల డబ్బులు వేలా కోట్ల రూపాయలు ప్రభుత్వం వద్ద ఉన్న కూడా పెన్షన్ వెంచకుండా కార్మికులకు అన్యాయం చేస్తుంది బీడీ కార్మికుల డబ్బులను బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు దారా దత్తం చేస్తున్నది కార్యక్రమంలో. బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి. సురం. పద్మ ఎగమంటి ఎల్లారెడ్డి కోడం రమణ. జవ్వాజి విమల. అన్నదాస్ గణేష్. జిల్లా ఉపాధ్యక్షులు. గోవిందు లక్ష్మణ్. జిల్లా ఉపాధ్యక్షులు జిందం కమలాకర్. దాసరి రూప.గుంటి అనిల్. బెజిగం. సురేష్ సురేష్. ఆడెపు రజిత. పిల్లి జాను. సుజాత. . పద్మ.తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నది

**వర్కింగ్ జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే అందిస్తాం**

**అర్హత ఉన్న ప్రతి తూర్పు జర్నలిస్టుకు ఇండ్లు కేటాయిస్తాం**

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి**



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ తూర్పు లో పనిచేసే అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తానని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్రావు అన్నారు... సోమవారం హనుమకొండలోని ఆయన నివాసంలో కొండా మురళీధర్ రావును జర్నలిస్ట్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు., ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను అర్హులైన జర్నలిస్టులందరికీ ఇవ్వాలని కొండా మురళీధర్ రావును జర్నలిస్ట్ ప్రతినిధులు కోరారు. కాగా దానికి స్పందించిన ఆయన అర్హులైన వారందరికీ ఇస్తానని ప్రకటించారు ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలని, సీనియార్టీ బేస్ మీద ఇస్తానని హామీ ఇచ్చారు.

అదేవిధంగా జర్నలిస్టులు పారదర్శకంగా పనిచేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు జర్నలిస్టులు తమ వంతు ప్రయత్నం చేయాలని కోరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లో జర్నలిస్టుల సంఖ్య చాలా కనబడుతుంది కానీ ఆ మేరకు వార్తా కథనాలు కనబడడం లేదని ఆయన అన్నారు. ఇక నుంచైనా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేలా జర్నలిస్టులు కృషి చేయాలని కోరారు. త్వరలోనే అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ప్రతినిధులు కోరుకొప్పుల నరేందర్, జక్కు విజయ్, డా, పాలడుగుల సురేందర్,కందుల శ్రీధర్, జన్ను స్వామి, బోట్ల స్వామి దాసు,విజయన్, హరీష్, బాలాజీ నాయక్,సాజిద్ జన్ను కోర్నెలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జూలై మొదటి వారంలో ఆందోళన




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి రామడుగు రవీందర్ రావు అభినందన సభ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని నెహ్రూ నగర్ యూనిట్ గౌరవాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య తాళ్లూరి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ పెన్షనర్లకు మంజూరీ కావలసిన హెల్త్ కార్డులను జారీ చేయకుండా కాలయాపన చేయటాన్ని నిరసిస్తూ జూలై మొదటి వారంలో ఖమ్మంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నట్టు తెలిపారు. ఎలాంటి ఉత్తర్వులు విడుదల చేయకుండా ఏ హాస్పటల్ లో ఏ సౌకర్యాలు ఉంటాయో తెలుపకుండా జూన్ నెల వేతనాల నుండి ఆరోగ్య కార్డుల కోసం ప్రతి పెన్షనర్ బేసిక్ పే నుండి 1.5% మూల వేతనం నుండి తగ్గించారు. మరల జూన్ నెల కూడా అయిపోవస్తున్నది అయినా కూడా ఇంతవరకు ఈ హెచ్ ఎస్ కార్డులు ఎప్పుడు మంజూరు చేస్తారు స్పష్టంగా తెలియజేయడం లేదు. ఒకవైపు ఉద్యోగ పెన్షనర్ల నుండి వేతనాలను మినహాయిస్తూ మరోవైపు ఎలాంటి ఉత్తర్వులు విడుదల చేయకుండా చోద్యం చూడటాన్ని తీవ్రంగా నిరసించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరోగ్య కార్డుల మంజూరికి చర్యలు చేపట్టాలని లేనిచో ఖమ్మం జిల్లాలోని 6000 మంది పెన్షనర్లు ఉద్యమ బాట చేపట్టనున్నట్టు వారు తెలిపారు. మాటలతో ప్రకటనలతో కాలయాపన చేయడం ప్రభుత్వానికి తగదని ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగుల హార్దిక ప్రయోజనాలను రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు విడుదల చేయాలని తీర్పు ఇచ్చిన దానిని కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని దానితో అనేకమంది రిటైర్డ్ ఉద్యోగులు ఆవేదనతో తను చాలిస్తున్నారని అయినా ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం జూలై మొదటి వారంలో జరిగే ఆందోళనలో పెద్ద ఎత్తున పెన్షనర్లు పాల్గొనాలని వారా ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్దిక కార్యదర్శి ఆర్ వెంకట్ నారాయణ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉపేందర్ రావు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రరావు దుర్గాదేవి జిల్లా కార్యదర్శి జనార్ధన్ ఖాజా మొయినుద్దీన్ నెహ్రూ నగర్ శాఖ కార్యదర్శి డి రమేష్ నాయకులు వెంకటేశ్వర్లు చారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ రంగం కీలకం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**







మహబూబ్ నగర్ , అక్షిత న్యూస్: రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగరంలోని విద్యుత్ సౌధ, మెట్టుగడ్డలో ₹52.56 లక్షల వ్యయంతో నిర్మించనున్న విజిలెన్స్ ఏ పి టి ఎస్ పి ఎస్ భవన నిర్మాణ పనులకు సిఎండి జితేష్ వి పాటిల్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న పారిశ్రామికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి విజన్‌కు అనుగుణంగా కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం, రోడ్ల అభివృద్ధి, పవర్ నెట్‌వర్క్ స్థిరీకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలో పరిశ్రమలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందన్నారు. ఐటి పార్క్ ప్రాంతంలో కొత్త పరిశ్రమలు స్థాపించబడుతున్నాయని, ముఖ్యంగా అమరరాజ కంపెనీ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటవుతోందని, భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని హన్వాడ మండలం గొండ్యాల గ్రామంలో 133 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు భూములను గుర్తించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు త్వరలో ఉప ముఖ్యమంత్రి చేత శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే కొన్ని 33/11 కేవీ సబ్‌స్టేషన్లు పూర్తి కాగా, మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు. హైదరాబాద్ పరిసర హైవేలకు సమీపంలో ఉన్న పరిశ్రమలు తెలంగాణను పెట్టుబడుల కేంద్రంగా మార్చాయని, గత రెండున్నర సంవత్సరాల్లో లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చినట్లు తెలిపారు.

సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణ దేశంలో ముందంజలో ఉందని, ఆధునిక సాంకేతికతతో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థలను మరింత అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. మెడికల్ కాలేజ్ సమీపంలో నిర్మిస్తున్న సబ్‌స్టేషన్ త్వరలో ప్రారంభం కానుందని, పాలమూరు యూనివర్సిటీ పరిధిలో కూడా విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అందుకు యూనివర్సిటీ లో సబ్ స్టేషన్ నిర్మాణానికి యూనివర్సిటీ వారితో మాట్లాడి స్థలం కేటాయించుకుని, శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలకు విద్యుత్తు సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ప్రాజెక్ట్ డైరెక్టర్ శివాజీ, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, ఎస్ఈ జి. భీమానాయక్, కార్పొరేటర్లు జ్యోతి, విట్టల్ రెడ్డి, తిరుమల వెంకటేష్, రమేష్ రెడ్డి, మేగ్యా నాయక్, ప్రశాంత్ , తాహెర్, నాయకులు జాజిమొగ్గ నర్సింహులు, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణికి 62 దరఖాస్తులు

**ప్రజావాణిలో ప్రజల వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,**



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి జిల్లా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునే లక్ష్యంతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై భూ సమస్యలు, ఉపాధి, పెన్షన్లు, గృహాలు, రెవెన్యూ, సంక్షేమ పథకాల అమలు, తాగునీరు, రహదారులు, విద్యుత్, ఆరోగ్య సేవలు తదితర అంశాలపై తమ సమస్యలను లిఖితపూర్వకంగా జిల్లా కలెక్టర్, అధికారులకు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పంపిస్తూ, అర్హత మేరకు త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నేరుగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు ఒక సమర్థ వేదికగా నిలుస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు న్యాయం జరిగేలా ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్,జిల్లా రెవెన్యూ అధికారి పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొని ప్రజల నుంచి అందిన వినతులను స్వీకరించి, సంబంధిత శాఖలకు ఆన్లైన్ ద్వారా పంపించారు.

## అప్పాయిపల్లిలో మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం, బియ్యం పంపిణీ



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి అప్పాయిపల్లి గ్రామానికి చెందిన నిమ్మల శివ ఇటీవల మృతి చెందగా, సోమవారం వారి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ రవీందర్ గారి "మనం మన బాధ్యత" ఆధ్వర్యంలో మృతుడు కుటుంబానికి 5,000 రూపాయల నగదు మరియు 25 కేజీల బియ్యాన్ని 8 వ వార్డు సభ్యులు నెల్లికుదురు పద్మ నరేష్ గారు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వారి కుటుంబానికి తమ వంతు సహాయంగా ఈ ఆర్థిక సాయాన్ని అందించామని, భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో నరేష్ (9వ వార్డు )యాదగిరి సలేశ్వరం(బీజేపీ లింగాల మాజీ మండల అధ్యక్షులు) శేఖర్ పెద్దేటి, తిరుపతి శారదరాముడు రాజు గౌడ్, కొరుపాల మహేష్, అశోక్ శ్రీశైలం శ్రీనివాసులు బాలస్వామి పి రాజు మిద్దెల బాలరాజు బలీశ్వర్ రాజు సలేశ్వరం రామకృష్ణ సీతారాం నవీన్ ప్రసాద్ తదితరులు. పాలుగొన్నారు..

# జటప్రోలులో ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలన

**ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలి,**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం,**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,**



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి నాగర్‌కర్నూనాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధిల్ జిల్లాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు చేపడుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియ నేపథ్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సోమవారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి మండల పరిధిలోని జటప్రోలు గ్రామంలో క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆకస్మికంగా పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి నిర్వహిస్తున్న ఓటర్ల నమోదు, సవరణ, తొలగింపు కార్యక్రమాలను స్వయంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే ప్రక్రియ కొనసాగుతుందా లేదా అనే అంశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి బీఎల్‌వోలు నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించిన కలెక్టర్, ఓటర్ల నుంచి తీసుకుంటున్న వివరాలు, దరఖాస్తుల నమోదు, గుర్తింపు పత్రాల పరిశీలన, నమోదు పుస్తకాల నిర్వహణ, ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బీఎల్‌వోలు ప్రజలతో ఎలా మమేకమవుతున్నారో, అవసరమైన పత్రాలను ఎలా పరిశీలిస్తున్నారో ప్రత్యక్షంగా గమనించి పలు సూచనలు చేశారు. ప్రింటెడ్ ధ్రువపత్రాలను సంబంధిత ఓటర్లకు అందజేస్తున్నారా లేదా అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ...., ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదిలాంటిదని, అందువల్ల ప్రతి నమోదు అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరగాలని,ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ అర్హులైన ప్రతి పౌరుడిని ఓటరు జాబితాలో నమోదు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హులైన ఓటరు పేరు జాబితాలో లేకుండా పోకూడదని స్పష్టం చేశారు.అదే సమయంలో మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, అనర్హులైన వారి పేర్లను కూడా క్షేత్రస్థాయి విచారణ అనంతరం మాత్రమే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తొలగించాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు, అభ్యంతరాలు వచ్చినా వాటిని నిష్పక్షపాతంగా పరిశీలించి చట్టబద్ధంగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను ధృవీకరించాలని, దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే నమోదు లేదా సవరణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించి వారి సహకారంతో వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి ఖచ్చితమైన, సమగ్ర ఓటరు జాబితాను రూపొందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, తాహసిల్దార్ సంబంధిత ఎన్నికల శాఖ అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు), సూపర్వైజర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పెంట్లవెల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థినులకు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, వసతి, పాఠ్యపుస్తకాలు, ఆహార సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పాఠశాల నిర్వహణ తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ముందుగా తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థినులతో నేరుగా మాట్లాడి బోధన, పాఠ్యాంశాల అవగాహన, ఉపాధ్యాయుల బోధనా విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ గదులు, వంటశాల, భోజనశాల, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత, విద్యుత్, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ......, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థినికి కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు అందించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థినుల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థినులకు ప్రతిరోజూ నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, మెనూ ప్రకారం భోజనం అందుతున్నదీ లేదో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కేజీబీవీ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కాంపౌండ్ వాల్ నిర్మాణం పెండింగ్లో ఉందని ప్రత్యేక అధికారి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## రెండో రోజు పల్స్ పోలియో చుక్కలు





మహబూబ్ నగర్, అక్షిత న్యూస్ పాతపాలమూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో రోజున పోలియో చుక్కలు వేయని (శ ష్ట్రశీబంవం) ఇంట్లోని పిల్లలకు జిల్లా కలెక్టర్  ఖుష్బూ గుప్తా గుప్తా,ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని,జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు లతో కలిసి రెండవ రోజు కార్యక్రమం లో భాగంగా పోలియో చుక్కలు వేయడం జరిగింది. కలెక్టర్  మాట్లాడుతూ ఇంటింటి సర్వే చేసి తి 0-5సం. ల మధ్య వయస్సు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శైలజ, స్టేట్ కన్సల్టెంట్ డా. మొహమ్మద్ అబ్దుల్ వస్సే, డా. శశికాంత్, డా. పులివిద్య, డా. మమత,సీతారామ్, సుభాష్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా స్కూల్ కొత్తగూడెం నియోజకవర్గానికి

# కీర్తి పతాక

**విద్యా హబ్ గా మారనున్న భద్రాది కొత్తగూడెం జిల్లా కేంద్రం**

**రూ.200 కోట్లతో అత్యాధునిక హంగులతో యంగ్ ఇండియా స్కూల్**

**25 ఎకరాల భారీ విస్తీర్ణంలో నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి**

**అన్ని వర్గాలకూ ఒకే క్యాంపస్ విద్య ఆలోచన అభినందనీయం**

**వచ్చే విద్యాసంవత్సరంలో అందుబాటులోకి యంగ్ ఇండియా స్కూల్**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణపనులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే**





కొత్తగూడెం అక్షిత న్యూస్ కొత్తగూడెం ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏర్పాటు కానున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కొత్తగూడెం నియోజకవర్గానికి ఒక కీర్తి పతాక అని, ఈ స్కూల్ ఏర్పాటుతో కొత్తగూడెం జిల్లా కేంద్రం గొప్ప విద్యా హబ్'గా మారబోతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న 'యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల' నిర్మాణ పనులను సోమవారం ఆయన అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కులమతాలకతీతంగా అన్ని వర్గాల విద్యార్థులకూ ఒకే క్యాంపస్ లో విద్యను అందించాలనే ప్రభుత్వ ఆలోచన ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ ప్రాజెక్టు కింద కొత్తగూడెం క్యాంపస్ లో రూ. 200 కోట్ల అంచనా వ్యయంతో అత్యంత అత్యాధునిక హంగులతో ఈ స్కూల్ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. 25.475 ఎకరాల భారీ విస్తీర్ణంలో, 5,38,246 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో నిర్మిస్తున్న ఈ భారీ నిర్మాణాల్లో అకడమిక్ బ్లాక్, జూనియర్, సీనియర్ హాస్టల్ బ్లాకులు, డైనింగ్, కిచెన్ లతో పాటు సిబ్బంది కోసం క్వార్టర్లను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఈ సరికొత్త స్కూల్ ను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్దేశించుకొని పర్యవేక్షిస్తున్నామని, తెలిపారు. ఈ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనతో పాటు డిజిటల్ స్మార్ట్ క్లాస్ రూమ్‌లు, కంప్యూటర్ సెంటర్లు, సైన్స్ ల్యాబ్‌లు, 5000 పైగా పుస్తకాలతో కూడిన డిజిటల్ లైబ్రరీలను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసం కోసం 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్, క్రికెట్ గ్రౌండ్, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ కోర్టులను ప్రత్యేకంగా నిర్మిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా, పర్యావరణ హితంగా ఉండేలా సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, సౌర, పవన విద్యుత్ వ్యవస్థలను, నీటి సంరక్షణ కోసం రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ విధానాలను ఇక్కడ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో రవాణాసౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని, ఇప్పటికే రోడ్లు, బ్రిడ్జీలు, అండర్ బ్రిడ్జీలు, ఓవర్ బ్రిడ్జీలు, ఔటర్ రింగు రోడ్లు కొన్ని నిర్మాణ దశలో ఉండగా, మరికొన్నింటికీ మంజూరు లభించిందని తెలిపారు. అన్ని కులాలవారికి 17 కమ్యూనిటీహాలు మంజూరు చేయడం జరిగిందని, ఎయిర్పోర్టు, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, క్రీడామైదానాలు, జిమ్ ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు శక్తివంచ లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, కమిషనర్ సుజాత, డీఈవో వాసంతి, పాఠశాలల భవనాల పర్యవేక్షణ అధికారి వెంకటేశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు హేమచంద్ర రావు, రాజగోపాల్, నాయకులు వాసిరెడ్డి మురళి, యూసుఫ్, ధర్మరాజు, కార్పొరేటర్లు ఎర్రబెల్లి శంకర్, దుర్గ, సుధాకర్, పద్మ, ఆకాంక్ష, హిమశ్రీ, బండి నర్సింహా, విజయ్, తులశమ్మ, సహేరా, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## గత విషయాలను పదేపదే తవ్వుకోవద్దు ఎమ్మెల్యే గారు

**షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ సభలో రాజకీయ వేడి**

**హామీల అమలుపై ఎమ్మెల్యే డిమాండ్..**

**సభాముఖంగా టిజిఐఐసి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి కౌంటర్**



సంగారెడ్డి అక్షిత బ్యూరో: సంగారెడ్డి నియోజకవర్గంలో నిర్వహించిన షాదీ ముబారక్--కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం సంక్షేమ సభగానే ప్రారంభమైనప్పటికీ, అనంతరం అధికార పార్టీ నేతల మధ్య హామీల అమలుపై జరిగిన బహిరంగ చర్చతో రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఒకే వేదికపై చేసిన వ్యాఖ్యలు సభలో చర్చనీయాంశంగా నిలిచాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అర్హులైన లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడిన టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉందని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అయితే, సభలో మాట్లాడిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను ప్రస్తావిస్తూ, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలన్న హామీని వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అలాగే మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, వృద్ధులకు రూ.4 వేల పెన్షన్, విద్యార్థినులకు స్కూటీల పంపిణీ వంటి హామీలను కూడా త్వరితగతిన అమలు చేయాలని బహిరంగంగా కోరారు. ప్రజలపై అదనపు భారం మోపకుండా హామీలన్నింటినీ అమలు చేస్తాం. హామీలు ఇచ్చినప్పుడు తులం బంగారం ధర రూ.35 వేల నుంచి రూ.45 వేల మధ్య ఉండేది. ఇప్పుడు అది పలుమార్లు పెరిగింది. అయినా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఉద్దేశించి నిర్మల జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. “గత విషయాలను పదేపదే తవ్వుకోవద్దు ఎమ్మెల్యే గారు... అభివృద్ధి పనులపై కలిసి ముందుకు సాగుదాం. నేను కూడా గత విషయాలను ప్రస్తావించడం మొదలుపెడితే చెప్పాల్సినవి చాలా ఉన్నాయి. గత ప్రభుత్వం ఇచ్చిన మూడు ఎకరాల భూమి హామీని ఎంతమందికి అమలు చేశారో చెప్పండి” అంటూ ఆమె ఎదురు ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రతి ఇంటికి రెండు సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం అందుతోందని, ఒక్కో కుటుంబానికి నెలకు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు ప్రభుత్వ సహాయం అందుతోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు పూర్తిగా కట్టుబడి ఉందని, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని ఆమె స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం, అధికార పార్టీ నాయకుల మధ్య హామీల అమలుపై జరిగిన బహిరంగ చర్చతో రాజకీయ వర్గాల్లో చాలా రోజుల తర్వాత ఆసక్తికర చర్చకు దారితీసింది.

# నాణ్యతలో రాజీ లేకుండా గడువులోగా

# పనులు పూర్తి చేయాలి

**ప్రభుత్వం ఆమోదించిన నమూనా ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు ఆదేశం,**

**జట్రపోల్‌లో తెలంగాణ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన,**

**నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జట్రపోల్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్రతిష్ఠాత్మక తెలంగాణ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సోమవారం ఉదయం సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్న ఈ విద్యాసంస్థ పనుల పురోగతిని కలెక్టర్ స్వయంగా పరిశీలించి, నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పనుల అమలులో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జాప్యానికి తావులేకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నిర్ణయించిన లక్ష్యాల ప్రకారం పనులను ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి పూర్తిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల భవనంలోని తరగతి గదులు, పరిపాలనా విభాగం, బాలురు, బాలికల వసతి గృహాలు, డైనింగ్ హాల్, వంటశాల, ప్రయోగశాలలు, గ్రంథాలయం, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు, అంతర్గత రహదారులు, ప్రహరీ గోడ తదితర నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వం ఆమోదించిన మ్యాప్‌కు అనుగుణంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయా లేదా అనే అంశాన్ని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి అవసరమైన సాంకేతిక సూచనలు అందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ......, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నాణ్యతను పెంపొందించేందుకు తెలంగాణ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా అత్యాధునిక విద్యా, వసతి, క్రీడా సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో అందించాలనే లక్ష్యంతో ఈ విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు,నిర్మాణ పనులు ప్రభుత్వం ఆమోదించిన నమూనా ప్రకారం, ఇంజినీరింగ్ ప్రమాణాలను పూర్తిగా పాటిస్తూ చేపట్టాలని స్పష్టం చేశారు.

నాణ్యత విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని, నిర్మాణంలో ఉపయోగించే ప్రతి నిర్మాణ సామగ్రి నాణ్యమైనదిగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే శాశ్వత ఆస్తిగా ఈ పాఠశాల భవనం నిలవాలంటే ప్రతి పనిని అత్యంత బాధ్యతతో పూర్తి చేయాలని సూచించారు.

నిర్మాణ సంస్థ ప్రతినిధులు, ఇంజినీరింగ్ అధికారులు తరచూ క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ పనుల పురోగతిని వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా అన్ని పనులను పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రత, సౌకర్యాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, సంబంధిత శాఖల అధికారులు, ఇడబ్ల్యుఐడీసీ ఇంజినీర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో జూలై 5న జరిగే సభతో తెలంగాణ దద్దరిల్లాలి

**టి ఆర్ పి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్**



**యాదాద్రి భువనగిరి/ అక్షిత బ్యూరో:** భువనగిరిలో జూలై 5న నిర్వహించనున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ టి ఆర్ పి మహాసభను విజయవంతం చేసి తెలంగాణ వ్యాప్తంగా పార్టీ బలాన్ని చాటాలని టిఆర్పి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు.సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలో పలువురు బీసీ ప్రముఖులకు సభ ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభకు రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సభ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, రాజ్యాధికార లక్ష్యాన్ని చాటిచెప్పే చారిత్రాత్మక సభగా నిలవాలని అన్నారు.జూలై 5న భువనగిరి వేదికగా జరిగే ఈ సభతో తెలంగాణ దద్దరిల్లేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని బంధారపు నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధన లక్ష్యాలతో ముందుకు సాగుతున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీకి ప్రజలంతా అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదెలు యాదవ్ కార్యదర్శి ప్రవీణ్ రాజ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భైంసా వ్యవసాయ మార్కెట్‌లో దుకాణాల బహిరంగ వేలం విజయవంతం

**చైర్మన్ సింధే ఆనందరావు పటేల్ అధ్యక్షతన వేలంపాట**

**డీడీఎం పద్మావతి ముఖ్య అతిథిగా హాజరు**



**నిర్మల్ అక్షిత బ్యూరో, జూన్ 29:--** భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని ఖాళీ దుకాణాల కేటాయింపునకు సోమవారం రిజర్వేషన్ నిబంధనల ప్రకారం బహిరంగ వేలంపాట నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింధె ఆనందరావు పటేల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వరంగల్ డీడీఎం పద్మావతి ముఖ్య అతిథిగా హాజరై వేలంపాట ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ పరిధిలోని 10 దుకాణాలకు రిజర్వేషన్ విధానం ప్రకారం బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఇందులో 6 దుకాణాలకు వ్యాపారులు పోటీపడి అత్యధిక బిడ్లు దాఖలు చేయడంతో వేలం ఖరారైంది. మిగిలిన 4 దుకాణాలకు ఎలాంటి పోటీ లేకపోవడంతో వాటికి వేలంపాట ఖరారు కాలేదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింధె ఆనందరావు పటేల్ తెలిపారు. వేలంపాట ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ ఆదాయాన్ని పెంచడంతో పాటు వ్యాపారులకు మెరుగైన వాణిజ్య అవకాశాలు కల్పించడమే ఈ వేలంపాట ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఫరూక్ అహ్మద్ సిద్ధిఖీ, డైరెక్టర్లు, ఏఎంసీ కార్యదర్శి పూర్ణియ నాయక్, మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రణాళికలు రూపకల్పనలో గణాంక శాస్త్రం పాత్ర కీలకం

**జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్**

**ఘనంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం లో ఘనంగా జాతీయ గణాంక దినోత్సవం**





**మహబూబ్ నగర్ ,అక్షిత న్యూస్:** జాతీయ గణాంక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో సోమవారం జాతీయ గణాంక పితామహుడు ప్రొఫెసర్ పి.సి. మహలనోబిస్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణాంక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహలనోబిస్ చిత్రపటానికి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ మాట్లాడుతూ పరిపాలన డేటా సామర్థ్యాన్ని వెలికితీయడం అనే థీమ్ తీసుకుని ఈ సంవత్సరం జాతీయ గణాంక దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు

, భారతదేశంలో గణాంక శాస్త్ర అభివృద్ధికి ప్రొఫెసర్ పి.సి. మహలనోబిస్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశ ఆర్థిక ప్రణాళికల రూపకల్పన, నమూనా సర్వేలు, గణాంక వ్యవస్థ బలోపేతంలో ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం జూన్ 29న జాతీయ గణాంక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ఖచ్చితమైన గణాంకాల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, విధాన నిర్ణయాల్లో గణాంక సమాచారం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.

సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ డా.పి.సి మహలనోబిస్ గణాంక శాస్త్రం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు.గణాంక అధికారుల పాత్ర అభివృద్ధి కార్యక్రమాలు అమలులో ఖచ్చితమైన డేటా తయారీ లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు గణాంక సిబ్బంది తమ విధులను నిబద్ధతతో నిర్వహించి ప్రభుత్వానికి నాణ్యమైన సమాచారాన్ని అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి నర్సింహులు,డిప్యూటీ గణాంక అధికారి రాజేష్ ,సహాయ గణాంక అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని మహలనోబిస్ సేవలను స్మరించుకున్నారు.

## నగరపాలక సంస్థ 'ప్రజావాణి'లో 11 దరఖాస్తుల స్వీకరణ.



**కరీంనగర్ అక్షిత బ్యూరో** కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతి వేదికగా 'ప్రజావాణి' కార్యక్రమం జరిగింది. సోమవారం నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ వివిధ డివిజన్ల ప్రజల నుండి వచ్చిన పలు సమస్యల పరిష్కారంకు సంబంధించిన దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. ఇంజనీరింగ్ 2, టౌన్ ప్లానింగ్ 6, రెవెన్యూ 2, ఇందిరమ్మ 1 చొప్పున మొత్తం 11 దరఖాస్తులు ప్రజావాణికి రావడం జరిగింది. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై నగరపాలక సంస్థ విభాగాల వారిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఒక్క అర్జీని పెండింగ్ లేకుండా పరిశీలించాలన్నారు. సంబంధిత విభాగాల అధికారులు వచ్చిన దరఖాస్తుల పై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సెక్షన్ల వారిగా వచ్చిన ప్రజా సమస్యల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి లో అదనపు కమీషనర్లు సువార్త, ఆయాజ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహార్, టౌన్ ప్లానింగ్ అధికారులు డీసిపి బషీరొద్దిన్, శ్రీధర్, వెటర్నరీ అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, సూపరింటెండెంట్ షాహిదా, పలు సెక్షన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## 35 డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మేయర్ కోలగాని శ్రీనివాస్.



**కరీంనగర్ అక్షిత న్యూస్** నగర ప్రజల జీవన ప్రమాణాలను మరింత పెంచేందుకు నిధులు కేటాయించి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్నట్లు మేయర్ కోలగాని శ్రీనివాస్ తెలిపారు. నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా సోమవారం 35 వ డివిజన్ కాపువాడలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, స్థానిక కార్పోరేటర్ సాధవేణి సుజాత శ్రీనివాస్ తో కలిసి మేయర్ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నగరపాలక సంస్థకు చెందిన 51 లక్షల సాధారణ నిధులతో పలు కాలనీల్లో సీసీ రోడ్లు, ఎస్ డబ్ల్యూజి పైపులైన్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం కాపువాడ పలు కాలనీల్లో కమీషనర్, డిప్యూటీ మేయర్ తో కలిసి స్థానిక ప్రజల సమస్యలను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లను సమాంతరంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో తమ పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. కాపువాడలో సుదీర్ఘ కాలంగా ఉన్న సిసి రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజల సమస్యల దృష్టిలో పెట్టుకొని ప్రాధాన్యత గా దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యతతో పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి పనులను ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈఈ లచ్చిరెడ్డి, స్థానిక మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 100 శాతం పల్స్ పోలియో పూర్తి చేయాలి

### కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా.



**కరీంనగర్ అక్షిత బ్యూరో** ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసి, నూరు శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని, పోలియో చుక్కలు వేయని వారిని రెండు రోజుల్లో గుర్తించి చుక్కల మందు వేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఐదేళ్ల లోపు వయసు గల పిల్లలు ఉన్న ఓ ఇంటిని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియోలో పోలియో చుక్కలు వేయించారా లేదా అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ, ఏఎన్ఎంలతో పల్స్ పోలియో గురించి ఆరా తీశారు. గ్రామంలో ఐదేళ్ల లోపు ఉన్న పిల్లల సంఖ్య, పోలియో చుక్కలు వేసుకున్న వారి శాతం తదితర వివరాలు అడిగారు. సోమ, మంగళవారాల్లో ప్రతి ఇంటిని సందర్శించి పోలియో చుక్కలు వేయని పిల్లలను గుర్తించాలని, వారికి తప్పక చుక్కల మందు వేయాలని ఆదేశించారు. నూరు శాతం ఐదేళ్లలోపు పిల్లలకు చుక్కల మందు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చుక్కల మందు తీసుకొని వారు ఒక్కరు కూడా ఉండరాదన్నారు. వేరే ప్రాంతాలకు ఎవరైనా వెళ్ళినట్లయితే అక్కడ పోలియో చుక్కలు వేసుకున్నారో లేదో కనుక్కోవాలని తెలిపారు.

**" ఎస్ఐఆర్ వేగవంతంగా పూర్తి చేయాలి"**

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎస్.ఐ.ఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బి ఎల్ ఓ లకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ ప్రక్రియ పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి తప్పిదాలూ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎంతమంది ఓటర్లను మ్యాపింగ్ చేశారని, ఆన్లైన్ ప్రక్రియ ఎలా సాగుతోందని ఆరా తీశారు. ఎస్ ఐ ఆర్ పై ప్రజలకు తగిన అవగాహన కల్పిస్తూ ముందుకు సాగితే ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఓటర్లతోనూ మాట్లాడారు. ఓటర్లు బి ఎల్ ఓ కు సహకరించాలని కోరారు. సూపర్వైజర్లు, బి ఎల్ వో లు సమన్వయంతో ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట సర్పంచ్ భవాని, ఏఎన్ఎం లక్ష్మి, గ్రామ కార్యదర్శి రమేష్ తదితరులు ఉన్నారు.

## జూలై 1న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

### కేంద్ర ప్రభుత్వం12వ వేజ్ బోర్డు కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి

### కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్




**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి :** సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారం కోసం జూలై 1న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు డిమాండ్స్ డే సందర్భంగా నిర్వహించే ధర్నాలో కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జాతీయ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి పసునూటి రాజేందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కె నరేష్ నేత, సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ దుద్దేల సాయిలు, హెచ్ ఎం ఎస్ బ్రాంచ్ సెక్రటరీ జూపల్లి మల్లేష్ లు పిలుపునిచ్చారు.

సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో జాతీయ కార్మిక సంఘాల నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ నేతలు మాట్లాడుతూ..కార్మికుల సమస్యలపై ప్రభుత్వానికి యాజమాన్యానికి అనేకసార్లు కార్మిక సంఘాలు విన్నవించిన సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం వైఫల్యం చెందిందన్నారు. మెడికల్ బోర్డు, కార్మికుల సొంతింటి పథకం, పెరిక్స్ పై ఇన్కంటాక్స్ రద్దు, అనేక అపరిష్కృత సమస్యలపై అనేకసార్లు దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మిక జాతీయ సంఘాల నేతలు జులై 1న సింగరేణి హెడ్ ఆఫీస్, కొత్తగూడెంలో పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమంకు పిలుపునివ్వడం జరిగిందని, అందులో భాగంగా సోమవారం అన్ని మైనస్ పై గేట్ మీటింగ్ లు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని,1న జరిగే ఈ ధర్నా కార్యక్రమానికి కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని హెడ్ ఆఫీస్ ముందు నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు సందర్భంగా పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 12వ వెజ్ బోర్డు కమిటీ వేయకుండా ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయకుండా కాలయాపన చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి, హెచ్ ఎం ఎస్, సి ఐ టి యు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కె హరిత



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణికి వస్తున్న ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు ఎక్కడ కూడా పెండింగ్ లేకుండా చూడాలన్నారు. శాఖల వారిగా ఎప్పటికప్పుడు రిపోర్టులు పంపించాలని ఆదేశించారు. ప్రజావాణిలో భాగంగా సిర్పూర్(టి) మండలం లక్ష్మీపూర్ బెంగాలీ క్యాంపుకు చెందిన తీతీ మండల్ తనకు దివ్యాంగుల పెన్షన్ కావాలని దరఖాస్తు చేసింది. తిర్యాని మండలం గోయగాం గ్రామానికి చెందిన అడ జంగు తన భూమి ఇతరులు అక్రమంగా కబ్జా చేసుకుని సాగు చేస్తున్నారని తనకు న్యాయం చేయాలని కోరారు. కాగజ్నగర్ మండలం ఓల్డ్ కాలనీకి చెందిన మహమూద్ ఫాతిమా తనకు 14వ వార్డులో అంగన్వాడి టీచర్ గా బదిలీ చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్ కు చెందిన దుర్గం దుర్గాబాయి తన అనుమతి లేకుండా తన భూమిలో విద్యుత్ స్తంభాలు వేశారని ఫిర్యాదు చేశారు. రెబ్బెన మండలం రాజారం గ్రామానికి చెందిన కాటుకూరి అంజయ్య తాను సాగు చేసుకుంటున్న భూమిని అటవీ అధికారులు అడ్డుపడుతున్నారని తనకు న్యాయం చేయాలని కోరారు. ఆసిఫాబాద్ మండలం అప్పపెల్లి గ్రామానికి చెందిన కోట మొండయ్య తనకు చెందిన భూమి ఓపెన్ కాస్ట్ గనిలో పోయిందని తనకు నష్టపరిహారం ఇవ్వడంతో పాటు ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.